క్లుప్తంగా

నూతన తహసీల్దార్‌కు సన్మానం



సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పెంచికల్‌పేట్: పెంచికల్‌పేట్ తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన తిరుపతిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సముద్రాల రాజన్న ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మధునయ్య, చంద్రమౌళి, నాయకులు చౌదరి శ్రీనివాస్, నందు, శంకర్‌గౌడ్, ఆశన్న, బాపురావు, తిరుపతి, లాంచు, గంగరాం, శ్రీనివాస్, శేఖర్ పాల్గొన్నారు.

'రైస్‌మిల్లు యజమానిపై క్రిమినల్ కేసు పెట్టాలి'



మాట్లాడుతున్న సంతోష్ గౌడ్

దహెగాం: మండల కేంద్రంలోని వాసవి మోడ్రన్ రైస్‌మిల్లు యజమాని సూర సందీప్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని మాజీ మండల రైతు సమన్వయ సమితీ కన్వీనర్ కంబగౌని సంతోష్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పేదలకు చెందిన రేషన్ బియ్యాన్ని రైస్‌మిల్లులో రిసైక్లింగ్ చేసి ఎగుమతి చేస్తున్నారన్నారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నా తీరు మారలేదన్నారు. బీబ్రా మాజీ సర్పంచ్ బండ క్రిష్ణ, నాయకులు ప్రసాద్‌రాజు, జర్పుల క్రిష్ణ, పాపయ్య, సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'వంతెన పనులు ప్రారంభించాలి'



వినతిపత్రం అందజేస్తున్న రమేశ్

కెరమెరి: మండలంలోని లక్మాపూర్, నార్‌పల్లి వాగులపై నిర్మించాల్సిన వంతెన పనులను ప్రారంభించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేశ్ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పీఆర్ సూపరింటెండెంట్ రవీందర్‌కు వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ ఆయా వాగుల అవతల సుమారు 12 గ్రామాలకు చెందిన ప్రజలు ఉన్నారని వాగులు పొంగిపొర్లితే రాకపోకలు నిలిచిపోతాయన్నారు. పరంధోళి రోడ్డుకు బీటీ వేసేందుకు అనుమతులు కోరుతూ అటవీ శాఖ అధికారులకు ప్రతిపాదనలు పంపించాలని కోరారు.


పబ్లిక్ టాయిలెట్లు అందుబాటులోకి తేవాలి



మాట్లాడుతున్న నాయకులు

కాగజ్‌నగర్‌టౌన్: కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధి సర్‌సిల్క్ చౌరస్తా సమీపంలోని పబ్లిక్ టాయిలెట్లను అందుబాటులోకి తీసుకురావాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గెడం తుకారం డిమాండ్ చేశారు. మంగళవారం సర్‌సిల్క్ పబ్లిక్ టాయిలెట్లను పరిశీలించారు. టాయ్‌లెట్స్‌ను నిర్లక్ష్యంగా వదిలేయడంతో ప్రజాధనం వృధా అవుతుందన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, కాలనీవాసులు నిజాం, అబ్దుల్లా, నహీమ్, కమర్, అలీల్ ఉన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి



ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో కోట ప్రసాద్

కౌటాల: నాణ్యత ప్రమాణాలు పాటించి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని ఎంపీడీవో కోట ప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు ముత్తంపేట గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. గ్రామాల్లో పరిశుభ్రత పనులు చేపట్టాలని పేర్కొన్నారు. ఏపీవో పూర్ణిమా, కార్యదర్శులు సాయికృష్ణ, రమేశ్ పాల్గొన్నారు.

'గుండాల' రోడ్డుకు మోక్షం

- దండేపల్లి నుంచి గుండాలకు రోడ్డు మంజూరు
- 12 కిలోమీటర్లకు రూ.25 కోట్లు విడుదల
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



దండేపల్లి నుంచి ఊట్ల గ్రామం మీదుగా గుండాలకు వెళ్లే దారి

తిర్యాణి: మండలంలోని గుండాల గ్రామానికి నేటికీ సరైన రోడ్డు లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్లుగా వారికి కాలినడకనే శరణ్యంగా మారింది. వర్షాకాలంలో గుట్టల మధ్యలో ఉండే వాగు, వంకలు ఉప్పొంగి బాహ్యాప్రపంచంతో గ్రామానికి పూర్తిగా సంబంధాలు తెగిపోతున్నాయి. ప్రతీ చిన్న అవసరానికి వారు కిలోమీటర్ల మేర నడవాల్సిన దుస్థితి ఉంది. ఈ పరిస్థితుల్లో ఆ గ్రామానికి రోడ్డు నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది.

12 కిలోమీటర్లకు రూ.25 కోట్లు..

గుండాల గ్రామం తిర్యాణి మండలంలో ఉన్నప్పటికీ గ్రామానికి మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రం సమీపంలో ఉంటుంది. దీంతో గ్రామస్తులు నిత్యం వివిధ అవసరాల కోసం దండేపల్లికి వెళ్తుంటారు. గుండాల గ్రామానికి అటు తిర్యాణి నుంచి గాని ఇటు దండేపల్లి నుంచి కానీ రోడ్డు సౌకర్యం లేదు. ఈ నేపథ్యంలో రోడ్డు సమస్యకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా దండేపల్లి నుంచి గుండాల గ్రామం వరకు వయా ఊట్ల గ్రామం మీదుగా 12 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం చేపట్టడం కోసం రూ.25 కోట్ల నిధులు మంజూరు చేసింది.

అభివృద్ధికి అవకాశం..

గుండాల గ్రామ శివారులో దాదాపు వంద అడుగుల ఎత్తు నుంచి నీళ్లు కిందికి జారే గుండాల (బహుబలి) జలపాతం ఉంది. కానీ సరైన రోడ్డు సౌకర్యం లేక జలపాతానికి సందర్శకుల తాకిడి తక్కువగా ఉంటుంది. కొత్తగా మంజూరైనా రోడ్డు నిర్మాణం పూర్తయితే జలపాతం పర్యాటకంగా అభివృద్ధి చెందడంతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడుతాయి. గుండాల గ్రామంలో సేంద్రియ పద్ధతుల్లో పండిస్తున్న వరి పంటకు బహిరంగ మార్కెట్‌లో డిమాండ్ ఉన్నప్పటికీ ధాన్యం తీసుకెళ్లి అమ్మేందుకు సౌకర్యం లేక రైతులు గ్రామాల్లోకి కొనేందుకు వచ్చిన దళారులకు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే రైతులే నేరుగా బహిరంగ మార్కెట్‌లో గిట్టుబాటు ధరకు అమ్ముకునేందుకు అవకాశం ఏర్పడుతుంది.

కష్టాలు తీరుతాయి..



మా గ్రామానికి రోడ్డు లేకపోవడంతో కాలం ఏదైనా కాలినడకనే రాకపోకలు సాగించాం. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. ఇప్పుడు రోడ్డు నిర్మాణం పూర్తయితే మా కష్టాలు తీరుతాయి. – శంకర్, గుండాల

వీలైనంత త్వరగా పూర్తి చేయాలి



దండేపల్లి మండల కేంద్రం నుంచి మా గ్రామం వరకు రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం శుభసూచకం. వీలైనంత త్వరగా రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి. – మర్సుకోల అశోక్, గుండాల

రహదారి ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

- కలెక్టర్ వెంకటేశ్ దోత్రే



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

ఆసిఫాబాద్: జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్పీ కాంతిలాల్ పాటిల్‌తో కలిసి ఆర్అండ్‌బీ, విద్యుత్, ఆర్టీసీ, మున్సిపల్, వైద్యారోగ్య శాఖల అధికారులతో రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రహదారులు, కల్వర్టులపై అవసరమున్న చోట వెంటనే మరమ్మతులు చేపట్టాలని, ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ పట్టణాల్లో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి వాహనదారుడు సీట్‌బెల్ట్, హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారులపై ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో అవసరమైన స్పీడ్ గన్స్, ప్రతీ కిలోమీటర్‌కు ఒక సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రమాదాలు సంభవిస్తే వెంటనే అంబులెన్స్‌లను ఘటనా ప్రాంతానికి పంపించి, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. సిర్పూర్ -బెజ్జూర్, ఆసిఫాబాద్ –ఉట్నూర్ రహదారులపై ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్పీ కాంతిలాల్ పాటిల్ మాట్లాడుతూ ఈ ఏడాది జిల్లాలో 19 రోడ్డు ప్రమాదాలు జరిగాయని, మద్యం సేవించి వాహనాలు నడిపిన 3,124 మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. సమావేశంలో ఆర్అండ్‌బీ ఈఈ రాజశేఖర్, పంచాయతీరాజ్ ఈఈ కృష్ణ, డీటీవో రాంచందర్, ట్రాన్స్‌కో ఎస్ఈ శేషారావు, మున్సిపల్‌కమిషనర్ గజానంద్, రహదారుల సంస్థ అధికారులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులపై దృష్టి సారించాలి..

ఆసిఫాబాద్‌రూరల్: పదో తరగతి విద్యార్థులపై దృష్టి సారించి, ఉత్తమ మార్కులు సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన చేయాలని ఆదేశించారు. తరగతిలో వెనుకబడిన వారిని గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పరీక్షల నిర్వహణ అధికారి ఉదయ్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన ఇల్లు

కౌటాల: మండలంలోని గురుడుపేట గ్రామ పంచాయతీ పరిధి యాపలగూడ గ్రామానికి చెందిన గంథం శంకర్ పెంకుటిల్లు మంగళవారం వేకువజామున కురిసిన భారీ వర్షానికి కూలిపోయింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. కాగా ఇంట్లోని ధాన్యం, సామగ్రి తడిసిపోయినట్లు బాధితుడు వాపోయాడు. ప్రమాదంలో రూ.లక్ష నష్టం జరిగిందని, ఆదుకోవాలని కోరారు.

నేడు 'ఉత్తమ' టీచర్లకు సన్మానం

ఆసిఫాబాద్‌రూరల్: జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని బుధవారం సన్మానించనున్నట్లు అదనపు కలెక్టర్, డీఈవో దీపక్ తివారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపా రు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు వీరే..

గెజిటెట్ హెచ్ఎంలు(గ్రేడ్ 2)	
ఆడె ప్రకాశ్	జెడ్పీఎస్ఎస్, గోయగాం
అంజయ్య	జెడ్పీఎస్ఎస్, తిర్యాణి
వీర శంకర్	జెడ్పీఎస్ఎస్, దహెగాం
వినయ్‌కుమార్	జెడ్పీఎస్ఎస్, తుంగెడ
స్కూల్ అసిస్టెంట్లు/పీఎస్ హెచ్ఎంలు	
సదాశివ్	జెడ్పీఎస్ఎస్, బూర్గుడ
ప్రవీణ్‌కుమార్	జెడ్పీఎస్ఎస్, సిర్పూర్-యూ
రామన్న	జెడ్పీఎస్ఎస్, జైనూర్
సాగర్	యూపీఎస్, వంజీరిగూడ
శ్రీశైలం	జెడ్పీఎస్ఎస్, బీబ్రా
పుణేశ్	జెడ్పీఎస్ఎస్, బెజ్జూర్
ఎ.సంతోష్	జెడ్పీఎస్ఎస్, కెరమెరి
ముకుందరావు	జెడ్పీఎస్ఎస్, బెజ్జూర్
జె.సంతోష్	జెడ్పీఎస్ఎస్, జన్కాపూర్
జాదవ్ సుభాష్	యూపీఎస్, చీలపల్లి
వెంకటేశ్వర్లు	యూపీఎస్, కొండపల్లి
మహేశ్	జెడ్పీఎస్ఎస్, ఇందాని
రమేశ్	యూపీఎస్, కొండపల్లి
సురేశ్	యూపీఎస్, సుర్దాపూర్
కుర్మదాస్	జెడ్పీఎస్ఎస్, బాబాసాగర్
నాగేశ్వర్‌రావు	జెడ్పీఎస్ఎస్, భట్‌పల్లి
సునీత	జెడ్పీఎస్ఎస్, సర్‌సిల్క్‌కాలనీ
విజయరాణి	ప్రభుత్వ ఉన్నత, కాగజ్‌నగర్
ప్రకాశ్	జెడ్పీఎస్ఎస్, ఆసిఫాబాద్
శ్రీనివాస్	జెడ్పీఎస్ఎస్, తిర్యాణి
సోము	ఎంపీపీఎస్, కెలి-బి
శైలజ	ఎంపీపీఎస్, బోడంపల్లి
ఎస్జీటీలు	
తిరుపతి	ఎంపీపీఎస్, మైసమ్మలొద్ది
దేశ్‌పాండే నేత	ఎంపీపీఎస్, బెస్తవాడ
విఠల్	ఎంపీపీఎస్, గంగ్గైగూడ
లావణ్య	ఎంపీపీఎస్, రెబ్బెన
శ్రీనివాస్	ఎంపీపీఎస్, దహెగాం
సుభాత్‌రావు	ఎంపీపీఎస్, రాంనగర్
ఆత్రం దేవ్‌షా	ఎంపీపీఎస్, గోడపల్లి
రమేశ్	ఎంపీపీఎస్, హేటిగూడ
సాయినాథ్	యూపీఎస్, గురుడుపేట
జితునాయక్	ఎంపీపీఎస్, ఆరెగూడ
రాంచందర్	ఎంపీపీఎస్, అంకుసాపూర్
జయలలిత	ఎంపీపీఎస్, పవర్‌గూడ
జంగు	యూపీఎస్, నెట్నూర్
శారద	ఎంపీపీఎస్, లక్మీపూర్
కేజీబీవీలు	
పద్మ	రెబ్బెన
నిర్మల	కాగజ్‌నగర్
సువర్ణ	ఆసిఫాబాద్
ఐఈఆర్పీలు	
కృష్ణవేణి	కౌటాల
సతీశ్	కాగజ్‌నగర్
గిరిజన ఆశ్రమ పాఠశాలలు	
అరుణదేవి	ఏహెచ్ఎస్, ఆసిఫాబాద్
స్వామి	ఏహెచ్ఎస్, కేతిని
లక్ష్మి	ఏహెచ్ఎస్, తిర్యాణి
గోపాల్	ఏహెచ్ఎస్, రొంపెల్లి
నరేశ్	ఏహెచ్ఎస్, మహగాం
చరణ్	ఏహెచ్ఎస్, కెరమెరి
సింధు	ఏహెచ్ఎస్, రాసిమెట్ట
శైలజ	ఏహెచ్ఎస్, మోడి
వసంత్	ఏహెచ్ఎస్, జైనూర్
విశ్వేశ్వర్	ఏహెచ్ఎస్, కౌటగూడ
శ్యాంరావు	ఏహెచ్ఎస్, మోడి
రవీందర్	ఏహెచ్ఎస్, ఆసిఫాబాద్
అనంతి	ఏహెచ్ఎస్, మోవాడ్

స్పెషల్ కేటగిరి అవార్డు

పీఎస్ సోనాపూర్ వాంకిడి, పీఎస్ ముత్తంపేట్ కౌటాల, యూపీఎస్ అనకోడ కాగజ్‌నగర్, యూపీఎస్ గుంనూర్ లింగాపూర్, జెడ్పీఎస్ఎస్ భట్‌పల్లి కాగజ్‌నగర్, కేజీబీవీ సిర్పూర్‌యూ.

ఘనంగా కాళోజీ జయంతి



రెబ్బెన: కాళోజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న జీఎం విజయ భాస్కర్ రెడ్డి

బెజ్జూర్: తెలంగాణ విముక్తి కోసం గళమెత్తిన కాళోజీ నారాయణరావు జయంతిని మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాళోజీ చిత్రపటానికి తహసీల్దార్ రామ్మోహన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పక్షాన చివరి శ్వాసవరకు ప్రజల కోసమే జీవించిన వ్యక్తి కాళోజీ నారాయణరావు అని కొనియాడారు. యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ భీమ్లా నాయక్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయుల బాటలో నడవాలి

ఆసిఫాబాద్‌రూరల్: మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని వారి బాటలో నడవాలని మహాత్మాజ్యోతిబాపులే గురుకుల రీజినల్ కోఆర్డినేటర్ శ్రీధర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో కాళోజీ జయంతి సందర్భంగా ప్రజా కవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ యాస, భాష అభివృద్ధి కోసం కాళోజీ ఎనలేని కృషి చేశారన్నారు. అంతకు ముందు పాఠశాల వంటశాల, తరగతి గదులు, రికార్డులను పరిశీలించారు. ప్రిన్సిపాల్ సుకన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కౌటాల: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం కాళోజీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి ఎంపీడీవో కోట ప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీవో పూర్ణిమ, కార్యదర్శి సాయికృష్ణ, సిబ్బంది శ్రీకాంత్, సంతోష్ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌టౌన్: తెలంగాణ సాహితీ వేత్త, కవి కాళోజీ నారాయణరావు జయంతిని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ సౌజన్యంతో డిపార్ట్ మెంట్ ఆఫ్ తెలుగు విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మినరసింహం మాట్లాడుతూ కర్ణాటకలో పుట్టి తెలంగాణలోని వరంగల్‌లో జీవించి తెలంగాణ కోసం పోరాడాడరన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తూడురు దత్తాత్రేయ, అధ్యాపకులు దుర్గం జనార్దన్, శారద, వెంకటేశం, రాజేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

రెబ్బెన: ప్రజా శ్రేయస్సు కోసం చేసిన త్యాగాల వల్ల వ్యక్తులు మహనీయులుగా మారుతారని, వారు చూపిన మార్గం ఆచరణీయమని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం గోలేటి టౌన్‌షిప్‌లోని జీఎం కార్యాలయంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి ఘనంగా నిర్వహించారు. కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఐటీయూసీ నాయకులు బయ్య మొగిళి, ఎస్వోటూజీఎం రాజమల్లు, డీజీఎం ఉజ్వల్‌కుమార్ బెహరా, పర్సనల్ డిపార్టుమెంట్ హెచ్‌వోడీ శ్రీనివాస్ అన్ని విభాగాల అధిపతులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కౌటాల: పూలమాల వేస్తున్న అధికారులు



బెజ్జూర్‌లో..



ఆసిఫాబాద్‌రూరల్: నివాళులర్పిస్తున్న సిబ్బంది

యూరియా అందించి రైతులను ఆదుకోవాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రెబ్బెన: మండలంలోని రైతులకు సరిపడా యూరియా అందించి ఆదుకోవాలని మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో మాజీ జెడ్పీటీసీ పల్లె ప్రకాశ్‌రావు, కలెక్టర్ వెంకటేశ్ దోత్రేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల రైతులు కొన్ని రోజులుగా యూరియా కోసం వివిధ వేదికల వద్ద పడిగాపులు కాస్తున్నారన్నారు. మాజీ ఎంపీటీసీలు కొవ్వూరి శ్రీనివాస్, మదునయ్య, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశం చారి, నాయకులు వెంకట్‌రెడ్డి, పోచయ్య, పల్లాస్, మాజీ సర్పంచ్ పర్వతాలు పాల్గొన్నారు.

'రైతుల గోడు పట్టని ప్రభుత్వం'



మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

దహెగాం: రాష్ట్ర వ్యాప్తంగా రైతులు అనేక సమస్యలతో సతమతమవుతున్నా వారి గోడును కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పర్యటించారు. వారసంతలో తిరిగి చిరు వ్యాపారులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు టైలర్ షాప్‌నకు వెళ్లి బట్టలు కుట్టారు. అనంతరం మార్కెట్‌లో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో సరైన సౌకర్యాలు కూడా లేవన్నారు. రైతు మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, చిరు వ్యాపారుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు కొంగ సత్యనారాయణ ఉన్నారు.

శ్రీదేవి కుటుంబాన్ని పరామర్శించిన ఆర్ఎస్పీ

కాగజ్‌నగర్‌రూరల్: మండలంలోని చిన్నమాలిని గ్రామానికి చెందిన కొత్రం శ్రీదేవి అనే గర్భిణి రోడ్డు సౌకర్యం లేక అధిక రక్తస్రావం జరిగి బాబుకు జన్మనిచ్చి మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మంగళవారం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ శ్రీదేవి మరణానికి పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించాలన్నారు. స్వేరోస్ ఫౌండేషన్ నుంచి శ్రీదేవి కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. అనంతరం కొంతమంది చిన్నమాలిని గ్రామస్తులకు కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. నాయకులు లెండుగురే శ్యాంరావు, కొంగ సత్యనారాయణ, చాంద్‌పాషా, సిర్పూర్ మండల కన్వీనర్ అస్లాం, వాసు, పోచం పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



లింగాపూర్: క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

లింగాపూర్: మండల కేంద్రంలో మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఆడే సురేశ్ నాయక్ మాట్లాడుతూ నిత్యవసర సరుకులు, ఇన్సురెన్స్‌లపై జీఎస్టీని తగ్గించడం హర్షనీయమన్నారు. ఉపాధ్యక్షుడు హీరామన్, రాహుల్, అశోక్, రమేశ్, సుదర్శన్, రవీందర్, మహేందర్ పాల్గొన్నారు.

దహెగాంలో..

దహెగాం: జీఎస్టీ స్లాబ్ మార్పుతో ప్రజలకు ఊరట కలుగుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు లగ్గాము దామోదర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిసేకం చేశారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి ధనుంజయ్, సురేశ్, రాకేశ్, దందెర రాజు తదితరులు పాల్గొన్నారు.

'అదనపు పనులు వద్దు'



మాట్లాడుతున్న రాజేందర్

కెరమెరి: అదనపు పనుల నుంచి ఐకేపీ వీవోఏలను తప్పించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జాదవ రాజేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐకేపీలో విధులు నిర్వహిస్తున్న వీరితో 67 రకాల పనులు చేయిస్తూ మానసికంగా వేధనలకు గురి చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల ప్రచారం, విద్యార్థుల యూనిఫామ్, ఉల్లాస్‌తో సహ అదనంగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ వర్క్‌లను కూడా అప్పజెప్పడంతో ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఆనంద్‌రావు, మడావి అనిల్, రమేశ్, ధర్మారావు, కిషన్, రఘునాథ్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం

బెజ్జూర్: మండలంలోని బురుగూడ పాఠశాలలో సీఆర్పీగా పని చేసిన తొర్రెం శంకర్ ప్రసాద్ అనారోగ్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబానికి సోమిని కాంప్లెక్స్ హెచ్ఎం భిక్షమయ్య మంగళవారం రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు.

ఉపాధ్యాయులు దిశా నిర్దేశకులు



ప్రశంసాపత్రాలతో ఉపాధ్యాయులు

కెరమెరి: ఉపాధ్యాయులే విద్యార్థుల దిశా నిర్దేశకులని ఎంపీడీవో అంజద్‌పాషా, ఎంఈవో ఆడే ప్రకాశ్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా చదవుతో పాటు పాఠశాలల నిర్వహణ, ఇతర కార్యక్రమాల్లో ప్రగతి సాధించిన వారిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి శాలువాతో సత్కరించారు. ప్రశంసాపత్రంతో పాటు మెమొంటోలు అందించారు. కాంప్లెక్స్ హెచ్ఎంలు చంద్రశేఖర్, భరత్‌రావు, ప్రేందాస్ ఉన్నారు.